
## చిట్కుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బడిబాట ర్యాలీ




పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- పటాన్చెరు పరిధిలోని చిట్కుల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ మరియు గ్రామ పెద్దలు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియు సభ్యులు మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ శాంత మిగతా పాధ్యాయులుటి.లక్ష్మారెడ్డి,హరిచంద్రారెడ్డి,రాజేశ్వరి,హెలిన, శశికళ,సునీత,మరియు స్థానిక నాయకులు తెలంగాణ వైఎస్ఆర్సిపి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర కన్వీనర్ డప్పు రాజు మరియు గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి వీరందరూ కలిసి బడిబాట కార్యక్రమంలోహా పాల్గొన్నారు.

## వజ్రోత్సవం జరుపుకున్న జీవన్గి మెథడిస్ట్ చర్చ్ పాస్టర్,పాస్టరమ్మ




జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జూన్ 07 :- బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో శుక్రవారం నాడు మెథడిస్ట్ చర్చ్ సీనియర్ రిటైర్డ్ పాస్టర్ రేవరెండ్ సత్తూరి ఆనందం,సత్తూరి అలిషమ్మ ల వివాహ వార్షికోత్సవ రోజును కుటుంబ సభ్యులు ఘనంగా జరపడం జరిగింది.పాస్టర్ వయస్సు 110,పాస్టరమ్మ వయస్సు 95 సంవత్సరాలని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ వేడుక నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.జీవన్గి లో మెథడిస్ట్ చర్చ్ ని స్థాపించి ఇప్పటి వరకు యేసు క్రీస్తు సేవ చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని,తనకు సహకరించిన సంఘ సభ్యులకు,గ్రామస్తులకు,గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూర్ మెథడిస్ట్ చర్చ్ సంఘ కాపరి జనార్ధన్ సతి సమేతంగా వచ్చి దైవ సందేశం అందించడం జరిగింది.అలాగే జీవన్గి స్థానిక సంఘ కాపరి విజయ్ కుమార్ మరియు మెథడిస్ట్ సంఘస్తులు పాల్గొనడం జరిగింది.

## నేడు తెలుగు రాష్ట్రాల్లో మృగశిర కార్తె : భారీగా చేపల విక్రయాలు



జనవహిణి బ్యూరో భానుబాబు హైదరాబాద్ జూన్ 07 :- మృగశిర కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్యం సిద్ధిస్తుందని కొందరు నమ్ముతారు. డిమాండ్ నేపథ్యంలో వ్యాపారులు పెద్దఎత్తున చేపలను దిగుమతి చేస్తారు. నగరంలోనే అతిపెద్దదైన ముషీరాబాద్ చేపల మార్కెట్‌కు మృగశిరకార్తెకు ఒకరోజు ముందే గురువారం చేపలు పెద్ద ఎత్తున దిగుమతి అయ్యాయి.సాధారణ రోజుల్లో మార్కెట్ లో 15టన్నుల నుంచి 20టన్నుల చేపల విక్రయాలు జరుగుతాయి. మృగశిర కార్తె సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 50టన్నుల నుంచి 70టన్నుల చేపలు దిగుమతి అవుతా యని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు.రాష్ట్రంలో చేపల ఉత్పత్తి అధికం కావడంతో వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ, చేవెళ్ల జిల్లాలతో పాటు ఏపీలోని కైకలూరు, తెనాలి, ఆకువీడు ప్రాంతాల నుంచి చేపలను దిగుమతి చేసుకున్నట్లు ముషీరాబాద్ వ్యాపారి పూసగోరక్‌నాథ్ తెలిపారు.నిన్న గురువారం బొచ్చ, రవ్వ కిలో రూ.100 నుంచి 120కి విక్రయించారు. చిన్నసైజు చేపలు కిలో 100 రూపాయల చొప్పున విక్రయించారు. మృగశిర సందర్భంగా వీటి ధరలు శుక్రవారం పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు తెలిపారు.కొర్రమీను చేపలు కిలో రూ.400 నుంచి 450కి విక్రయించగా మృగశిర రోజున వీటి ధరలు అధికమవుతాయని అన్నారు. గురువారం అర్ధరాత్రి నుంచే ముషీరాబాద్ మార్కెట్‌లో విక్రయాలు మొదలవు తాయనిహా తెలిపారు.

## నేటి నుంచి ప్రజావాణి ప్రారంభం..



జనవహిణి బ్యూరో భానుబాబు హైదరాబాద్ జూన్ 07 :- లోక్ సభ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడిన ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం నుంచి తిరిగి ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని గురువారం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి వెల్లడించారు.దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందు వల్ల ప్రజావాణి అర్జీల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని చిన్నారెడ్డి వివరించారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజా వాణిలో అందజేయాలని చిన్నారెడ్డి కోరారు. ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ గా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు.

## పెద్దపల్లి జిల్లా మంథనిలో బడిబాట కార్యక్రమం



జనవహిణి బ్యూరో భానుబాబు పెద్దపల్లి జిల్లా జూన్ 07 :- పెద్దపల్లి జిల్లా మంథని మండలం అంబేద్కర్ నగర్లోని అంగన్వాడి పాఠశాలలో ఈరోజు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ నగర్ వార్డ్‌లో మొదటి రోజు బడిబాట కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ మండల సుగుణ ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ సభ్యులు హాజరై ప్రారంభిం చారు.బడిబాట కార్యక్రమం సందర్భంగా మొదటి రోజు ప్రతిజ్ఞ చేశారు. వార్డ్లో ఉన్న బడీడు పిల్లలను అంగన్వాడి స్కూల్లో చేర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళలతో మానవహారం నిర్వహించారు.ఈరోజు అంబేద్కర్ నగర్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు, మండల సుగుణ,ఆయా రాజేశ్వరి, ఆశ కార్యకర్త బొడ్డెల్ల రాధ,మహిళా సంఘాల సభ్యులు, పీక సరిత, కాచర్ల కళావతి, అంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

## తెలంగాణ గురువులకు గుడ్‌న్యూస్.. సీఎం దగ్గరకు ఫైల్.. నేడో, రేపో ఉత్తర్వులు జారీ



జనవహిణి బ్యూరో భానుబాబు హైదరాబాద్ జూన్ 07 :- రాష్ట్రవ్యాప్తంగా టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియకు సంబంధించి ముందడుగు పడింది. ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించిన ఫైల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం కోసం పంపారు. విద్యాశాఖ రేవంత్ దగ్గర ఉ ండటంతో.. ఫైల్ ఆయ నకు దగ్గరకు పంపించారు.సీఎం రేవంత్ ఫైల్‌కు ఆమో దం తెలిపగానే షెడ్యూల్ విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. తెలంగాణలో ఈ నెల 12 నుంచి పాఠశాలలు తిరిగి ప్రారంభంకానున్నాయి.. దీంతో షెడ్యూల్‌ను ఒకటి, రెండు రోజుల్లో విడుదల చేయొచ్చని చెబుతున్నారు. 19వేలమంది టీచర్లకు పదోన్నతలు దక్కుతాయం టున్నారు.వాస్తవానికి గతేడాదిలోనే ఈ ప్రక్రియ చేపట్టారు.. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో పదోన్నతులు, బదిలీల ప్రక్రియకు కసరత్తు చేశారు. అయితే ప్రమోషన్లకు టెట్‌లో ఉత్తీర్ణత తప్పనిసరని సెప్టెంబరు నెలాఖరులో హైకోర్టు తీర్పు ఇచ్చింది.దీంతో ఆ ప్రక్రియ మొత్తం ఆగిపోయింది. అలాగే జీవో 317తో ఇతర జిల్లాల నుంచి టీచర్లు రావం వల్ల తమ సీనియార్టీ దెబ్బతిని నష్టపోతున్నామని.. రంగారెడ్డి జిల్లకు చెందిన టీచర్లు హైకోర్టును ఆశ్రయించారు.అయితే అప్పటికే మల్టీ జోన్-1 (వరంగల్) గెజిటెడ్ హెచ్‌ఎంలుగా ప్రమోషన్లు, బదిలీలు పూర్తికాగా.. 782మందికి ప్రమోషన్ దక్కింది. స్కూల్ అసిస్టెంట్ల ట్రాన్స్‌ఫర్లు పూర్తికాగా.. ప్రమోషన్లు పూర్తి కాలేదు. వాళ్లందరిని పాత స్థానాల నుంచి రిలీవ్ చేయలేదు.. ఎస్‌జీటీల బదిలీలు కూడా నిలిచిపోయాయి. మల్టీ జోన్-2,హైదరాబాద్‌లో కేవలం ప్రభుత్వ స్కూళల్లో గెజిటెడ్ హెచ్‌ఎంల ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లు పూర్తయ్యాయి.147మందికి పదోన్నతులు దక్కాయి. స్థానిక సంస్థల జడ్పీ ఉన్నత,స్కూళ్ల జీహెచ్‌ఎంల బదిలీలు ముగియగా.. మిగిలిన వారివి మాత్రం నిలిచిపో

## బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా



- పెద్దపల్లి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి, జూలపల్లి వాగుపైన నూతన బ్రిడ్జ్ నిర్మించాలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, సీనియర్ నేత అమరగాని ప్రదీప్ కుమార్ ల డిమాండ్
- జూలపల్లిలో మహా ధర్నా, రాస్తారోకో
- పదిరోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే ఎమ్మెల్యే ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరిక

జులపల్లి జనవాహిని ప్రతినిధి కోట మల్లేష్ :- జూలపల్లి మండల కేంద్రం నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ, జూలపల్లి వాగుపైన నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సీనియర్ నాయకుడు అమరగాని ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి హాజరయ్యారు. పదేళ్లుగా జూలపల్లి మండల ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, వెంటనే డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సోమవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించి, గంట పాటు రోడ్డుపై భైఠాయించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, ప్రదీప్ కుమార్ లు మాట్లాడుతూ గత పదేళ్లుగా పెద్దపల్లికి వెళ్లే రోడ్డు గుంతలమయమై నరకప్రాయంగా మారిందని, తాము చేసిన ఉ ద్యమాల కారణంగా గత ప్రభుత్వ హయాంలో డబుల్ రోడ్డు నిర్మాణానికై నిధులు మంజూరు చేశామని, గత ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంత్రి %ఖు=% భూమిపూజ చేపించినట్లుగా ఫోజులు ఇచ్చారని ఆరోపించారు. పదేళ్ళయినా పెద్దపల్లి రోడ్డు, జూలపల్లిలోని వాగుపైన పాత బ్రిడ్జ్ సమస్యలు పరిష్కారం కావడం లేదని %ు=వా% ను ఓడించి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టామని, స్థానిక ఎమ్మెల్యే విజయరమణరావు బాధ్యతలు చేపట్టి ఆరునెలలు గడుస్తున్నా కూడా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఈ రోడ్డు నిర్మాణం పనులకు అతీగతీ లేదన్నారు. కరీంనగర్ వెళ్లే జూలపల్లి ప్రధానరోడ్డులో ఉన్న హుస్సేన్ మియా వాగుపై ఉన్న బ్రిడ్జ్ 50ఏళ్ళు దాటిందని చిన్నపాటి వర్షానికే బ్రిడ్జ్ మునిగిపోతూ రాకపోకలు బంద్ అవుతున్నాయని, పాత బ్రిడ్జ్ స్థానంలో నూతన బ్రిడ్జ్ నిర్మాణం చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. మండలానికి ఉన్న రెండు ప్రధాన రోడ్లు అయిన పెద్దపల్లి రోడ్డు, వాగుపైన బ్రీడ్జ్ శిథిలమై, గుంతలమయమై గత పదేళ్లుగా ప్రజలు తీవ్ర ఇక్కట్లపాలవుతున్నారని ఆవేదన చెందారు.. రెండురోజుల్లో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేలా, వాగుపైన నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా స్థానిక ఎమ్మెల్యే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో 10 రోజుల అనంతరం జిల్లా కేంద్రానికి పాదయాత్ర లు, ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి చేసి పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాస్తారోకోతో ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు ఆందోళనకారులను శాంతిపచేసి ధర్నా విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల జ్యోతిబసు, మెండే రాజయ్య, తీగల అశోక్ గౌడ్, పెద్దల్ల ఐలయ్య, దాడి రవీందర్, దొడ్ల రాజిరెడ్డి, గుమ్మడి శంకరయ్య, వేల్పుల ఓదెలు, సతీష్, మేరుగు కనకయ్య, వెంసాని కొమురయ్య, అడ్డగుంట ధర్మరాజు, బొడిగే లక్ష్మణ్ గౌడ్, నగునూరి లక్ష్మీనారాయణ, పేసరు అంజయ్య, గుంటి అశోక్, మీస అభిషేక్, మనోహర్, అమరగాని కుమార్ గౌడ్, ఎల్లేశం, అనిల్, తదితరులుహా పాల్గొన్నారు.

## అంత్యోదయ స్ఫూర్తితో మూడోసారి భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ



గోదావరిఖని జనవాహిని ప్రతినిధి కోట మల్లేష్ :- భారతదేశ ప్రధానిగా శ్రీ నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా,బీజేపీ ప్రభుత్వం స్థాపించిన%శీ%దుకు మరియు తెలంగాణ రాష్ట్రం నుండి 8 ఎంపీలు గెలించి మరియు ఇద్దరు ఎంపీలకు మంత్రి పదవులు వచ్చిన సందర్భంగా స్థానిక గోదావరిఖని చౌరస్తాలో సోమారపు అరుణ్ కుమార్ లావణ్య ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి బాణాసంచాపేల్చి సంబరాలు జరుపుకొని స్థానికులకు స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా అరుణ్ లావణ్య మాట్లాడుతూ దేశ ప్రజలు బిజెపి పక్షాన ఉన్నారని,ఇండియా కూటమిని విఫలం అయింది అన్నారు. ప్రజల బలమైన నాయకులు మోడీ ,పెద్దపల్లి లో కూడా 3 లక్షల పై ఓట్లు వేసి నైతికంగా గెలిపి%శీ%చారని అన్నారు, బీజేపీ కి అండగా ఉన్న వోటర మహా శయులకు ,బీజేపీ కార్యకర్తలకు అభిన%శీ%దనలు, కృతజ్ఞతలు తెలియచేసారు ఈ కారిక్రములో ఎయిర్టల్ సునీల్,గాదె సురేందర్ ,మింగాని అశోక్,సతీష్ యాదవ్ ,బండారి శ్యామ్,జనగామ కృష్ణ ,ఖాదాసి శంకర్ ,శివకుమార్,గాలిపెల్లి సంపత్ ,సహారా సతీష్ ,మేడి రాజు ,సంపంగి శ్రీనివాస్,కుమారస్వామి,అన్వేష్ కుమార్,మాతంగి వరుణ్,శ్యామ్ రాజ్,అరవింద్ యాదవ్,తాజుద్దీన్,అజయ్,బీమా సుధీర్,మేకల శివ,కచ్చకాయల శ్రావణ్,అందే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.